# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

సోమవారం
15 సెప్టెంబర్
2025



# రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో లిఖించదగినది

**నాటి త్యాగాల పోరాట చరిత్ర పాఠ్యాంశాలలో చేర్చాలి**
**దున్నే వారికే భూమి నినాదం కమ్యూనిస్టులు ఇచ్చిందే**
**సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి**




**భీమదేవరపల్లి సెప్టెంబర్ 14 (నినాదం).:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో లిఖించదగినదని, ఈ చరిత్రను ముస్లిం. హిందువుల మధ్య జరిగిన యుద్ధంలాగా విష ప్రచారం చేస్తున్న నాటి ఉద్యమంలో సంబంధం లేని వ్యక్తులకు దానిపై మాట్లాడే అర్హత లేదని సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. హనుమ కొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో సిపిఐ మండల కార్యదర్శిఆదరీ రమేష్ అధ్యక్షతన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ తెలంగాణ లో నైజాం రాజుల నిరంకుశ, నియంతృత్వ పాలనలో ప్రజాస్వామ్యం లేక జీవించే హక్కును కాలరాస్తూ ఆనాడు గ్రామాలలో వెట్టి చాకిరి, బానిసత్వం, భూస్వాముల అరాచకాలు, దొరల ఆగడాలుకు వ్యతిరేకంగా ప్రజలు ఎదురు తిరిగారని అన్నారు. ఈ దురాగాతలకు వ్యతిరేకంగా పీడిత ప్రజలకు అండగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి బద్దం ఎల్లారెడ్డి,రావి నారాయణరెడ్డి, మగ్దూం మోహినుద్దీన్ లు పిలుపునిచ్చారని, ఆనాటి పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టులు, సానుభూతిపరులు తమ రక్తం చిందించి అమరులయ్యారని అన్నారు. 3 వేల గ్రామాలను విముక్తి చేసి పేద ప్రజలకు 10 లక్షల ఎకరాలను భూస్వాముల వద్ద నుండి స్వాధీనం చేసుకుని పంచారన్నారు. , సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అదరీ శ్రీనివాస్ మాట్లాడుతూ నాటి సాయుధ పోరాటంతో దున్నేవానికి భూమి అన్న నినాదం దేశమంతటా విస్తరించిందని, ఈ చరిత్ర ప్రపంచ చరిత్రలో లిఖించదగినదని,నేటి తరానికి ఈ చరిత్ర ను అందించవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని,పాఠ్యాంశాలలో చేర్చాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రాంతంలో ఏ గ్రామంలో ఏ ప్రాంతంలో అయినా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపింది సిపిఐ పార్టీ అని, ఆ ఆనవాళ్లు ఇప్పటికీ ఉన్నాయని, ఇతరులు చేసే అబద్ధ ప్రచారాన్ని మానుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మంచాల రమాదేవి నాయకులు సుంచు కుమారస్వామి బోడ బాలరాజు సన్నీల రవి కవ్వంపల్లి కిషన్ ఉపేందర్ పులి కిరణ్ రాధిక ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు

# మండల హడుప్సా బెస్ట్ టీచర్స్ అవార్డు గ్రహీతలు

**ఎస్.ఆర్.కె స్కూల్ సంధ్యారాణి తో పాటు కొండబత్తిని రాజేశం, పి.సంధ్యారాణి, మౌనిక**




**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 14 (నినాదం) :** హనుమకొండ జిల్లా అన్ ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమ కొండ జిల్లా వ్యాప్తంగా హడుప్సా పాఠశాలల ఉపాధ్యాయులకు ఉత్తమ టీచర్ అవార్డు ఇవ్వనైనది. ఈ సందర్భంగా మండలంలోని ఎస్ ఆర్ కె పాఠశాల నుండి సంధ్యారాణి, వంగర బాలాజీ స్కూల్ నుండి కొండబత్తిని రాజేశం, ముల్కనూర్ న్యూ మాడల్ స్కూల్ నుండి పి. సంధ్యారాణి, కొత్త కొండ సిలోయం స్కూల్ నుండి మౌనిక "బెస్ట్ టీచర్ అవార్డు" లు హడుప్సా అధ్యక్షులు తక్కల్లపల్లి బుచ్చి బాబు, ప్రధాన కార్యదర్శి సంతోష్ రెడ్డి, కోశాధికారి శంకర్ చేతుల మీదుగా అందుకు న్నారు. ఈ సందర్భంగా మండల హడుప్సా సభ్యులు కాశిరెడ్డి ఆదిరెడ్డి, దస్తరి ఉమామహే శ్వర్, పెగడపల్లి రమేష్, బేరే యాదగిరి, కొండ బత్తిని మల్లేశం, గంప సురేష్ "ఉత్తమ టీచర్స్ అవార్డు" గ్రహీతులను అభినందించారు.

# అంగన్వాడి వ్యవస్థ పటిష్టానికి పోరాటాలే శరణ్యం

**సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 14 (నినాదం) :** కుత్బుల్లాపూర్, ప్రాజెక్టు ఎనిమిది సెక్టార్ల నుండి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ సమక్షంలో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు కీలుకాని లక్ష్మణ్ అధ్యక్షతన టీఎన్జీవో సంఘం నుండి 200 మంది అంగన్వాడీ టీచర్లు ఆయాలు సిఐటియు లో చేరారు.ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్, ఎర్ర అశోక్, మాట్లాడుతూ అంగన్వాడీ వ్యవస్థలు నిర్వీర్యం చేయడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు మాత్రమే శరణ్యమని తెలిపారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు దేశాన్ని తాకట్టు పెట్టి కార్మికుల పొట్టను కొడుతున్న పరిస్థితి కనబడుతున్నది, 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా చేసి కార్మికులకు హక్కులు లేకుండా ఈ ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ వ్యవస్థను రద్దు చేయడం కోసం కుట్రల పన్నుతుందని పేర్కొన్నారు. పీఎం శ్రీవిద్య, నూతన విద్యా విధానం పేరుతో అంగన్వాడి సెంటర్లను మూసివేస్తుందని తెలిపారు. వీటికి వ్యతిరేకంగా అంగన్వాడీ ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు.సిఐటియును నమ్ముకోని వచ్చిన అంగన్వాడీ. టీచర్లను, ఆయాలను తమ రెండు కళ్ళు లాగ చూసుకుంటామని, ఎవరికి ఏలాంటి ఆపద వచ్చిన ఏ లాంటి బెదిరింపులు నిర్బంధాలకు, గురి చేసిన,చూస్తూ ఊరుకోమని సిఐటియు రాష్ట్ర జిల్లా మండల నాయకత్వం ఎల్లప్పుడు అండగా ఉంటామని అంగన్వాడి టీచర్ల ఆయాల హక్కుల కోసం ఐసిడిఎస్ రక్షణ కోసం పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కుత్బుల్లాపూర్ ప్రాజెక్టు 8 సెక్టార్ల కన్వీనర్ గా శ్యామల,కమిటీ సభ్యులు గా అన సూయ, మతీన్, శ్యామల, అర్చన,గీత, మమత, అనంతలక్ష్మీ, లక్ష్మి,అరుంధతి, హర్షా, సురేఖ, రమణ, పరమేశ్వరి, సునీత, లలిత,లను అన్నుకున్నారు ఈ కార్యక్రమములో సిఐటియు మండల నాయకులు అంజయ్య,స్వాతి, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# మూడో కన్ను.. ఛేదనలో దన్ను : రవి కుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** నేరాల నియంత్రణకు, నేరం జరిగిన తర్వాత ఛేదనకు వీటి ఆవశ్యకత ఎంతో ఉందని, సీసీ కెమెరాలు ఉండటం వల్ల దొంగలు, నేరస్థులు నేరాలు చేయడానికి వెనుకాడతారని రవి కుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ, దత్తాత్రేయ కాలనీ ఫేజ్ -2 లో రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షురాలు స్రవంతి సహకారంతో కాలనీలో దొంగతనాలు, ఆకాంక్షిక కార్యక్రమాలు జరగకుండా నియంత్రించడానికి నూతనంగా ఏర్పాటు చేసిన సీ.సీ కెమెరాలని కంటెస్టెడ్ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జి రవి కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ కాలనీలో దొంగతనాలు జరగకుండా మనల్ని మనం రక్షించుకోవడానికి మూడవ కన్నుగా సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. పోలీస్ శాఖ వారి అభ్యర్థన మేరకు అన్ని కాలనీలో ఇలాంటి కెమెరాలను పెట్టినట్లయితే నేరాల శాతం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేరింత పార్టీ సీనియర్ నాయకులు రామరాజు, నర్సింగ్ యాదవ్, ఆంజనేయులు విష్ణు సురేష్ చాంద్ భరత్, సత్య మూర్తి, హరి, వేణు, వంశీ, శివ తదితరులు పాల్గొన్నారు.

# వీర తెలంగాణ సాయుధ పోరాటం ను వక్రీకరించే శక్తుల కుట్రలను తిప్పి కొట్టాలి

**సీపీఎం చేర్యాల మండల కార్యదర్శిబండకింది అరుణ్**



**సిద్దిపేట చేర్యాల (నినాదం):** వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నడిపిన పోరాట యోధులను అవమానపర్చే విధంగా మాట్లాడుతున్న మతోన్మాద బీజేపీ శక్తుల కుట్రలను ఎండగట్టాలని సీపీఎం చేర్యాల మం డల కార్యదర్శి బండకింది అరుణ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు ఆదివారం వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా బైరాన్ పల్లి లో జరిగే అమరవీరుల సంస్మరణ సభ సందర్భంగా జరిగే బహిరంగ సభ కరపత్రాల ఆవిష్కరణ మండలం లోని కడవేరుగు, పోతిరెడ్డి పల్లి, పెద్దరాజుపేట,నాగపూరి గ్రామా ల్లో కరపత్రాల ఆవిష్కరణ చేశారు అనంతరం అయన మాట్లాడుతూ, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని ప్రజా ఉద్యమాలలోసీపీఎం ముందుకు పోతున్నాదని అన్నారు. నిజాం నిరం కుశ పాలను ఎదిరించి రజాకారులకు ముచ్చెమటలు పట్టించి నీ బాంచన్ కాల్మొక్త దొర అనే బానిసత్వాన్ని ఎదిరించి తిరగబడిన గొప్ప వీరులను కన్నా ప్రాంతం అని అన్నారు. తెలం గాణ రైతాంగ సాయుధ పోరాటం లో నాలుగు వేలమంది అమరులైనరని ,10 లక్షల ఎకరాల భూమిని పంచి,పేదప్రజలకు పంచిన చరిత్ర ఎర్రజెండాది అన్నారు. . ఈ నెల 16 వీర తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల భారీ బహిరంగ సభ బైరాన్ పల్లి లో జరగనున్నదని, ఈ బహిరంగ సభకు ముందు చేర్యాల గాంధీ సెంటర్ నుండి బైరాన్ పల్లి వరకు బారి బైక్ ర్యాలీ ఉంటుందని అన్నారు, ఈ బహిరంగ సభ కు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ,సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు ,సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి లు హాజరవుతున్నారని అన్నారు. ఈ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో వివిధ గ్రామాల సీపీఎం సీఐటీయూ నాయకు లు మోకుదేవేం దర్ రెడ్డి,ఇంద్రం, దేవన బోయిన కనకయ్య,ఎలుగు రవి,ఉల్లం పల్లి రవి,మర్యాల సత్తయ్య, శ్రీరాముల మహిపాల్ , పిట్టల యాదగిరి, ఎలు సాని స్వామి, భాస్కర్,ఆంజనే యులు, బాగోతం బాబు, చంద్రయ్య,పిట్టల శ్రీనివాస్, ముత్తగారీ శ్రీనివాస్, ఇస్మా యిల్, చంద్రయ్య, భూ లక్ష్మి నర్సింగ రావ్, పిట్టల మల్లయ్య,రాయరపు సత్తయ్య, యాదగిరి,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# కీసరలో ఘనంగా జ్ఞాన మాల కార్యక్రమం



**కీసర, సెప్టెంబర్ 14, (నినాదం) :** వారం వారం జ్ఞానమాల కార్యక్రమాన్ని కీసర మండలం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో 188వ వారం జ్ఞానమల కార్యక్రమం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ ఆధ్యర్యంలో ఘనంగా నిర్వహించారు. 188వ వారం జ్ఞానమాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ఎఫ్ సి రిటైర్డ్ ఎంప్లాయ్ పూంద్రు కృష్ణ పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఎన్ఎఫ్ సి రిటైర్డ్ ఎంప్లాయ్ పూంద్రు కృష్ణ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 188వ జ్ఞానమాల కార్యక్రమానికి రావడం సంతోషం వ్యక్తం చేస్తూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలని అందరు ముందుకు తీసుకువెళ్లాలని ప్రపంచం లోనే గొప్ప మేధా శక్తిమంతుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పొగిడారు. విద్యార్థులనీ, యువతనీ తప్పు దారి పట్టకుండా చూసుకుంట ామని అలాగే క్రీడలలో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కీసర మండల అంబేద్కర్ సంఘం సంయుక్త కార్యదర్శిలు కట్ట శంకరయ్య, కంచే మీది సంతోష్, కీసర మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం శ్రీధర్ రెడ్డి, మాజీ వార్డ్ సభ్యుడు శీలం మల్లేష్, బిఆర్ఎస్ పార్టీ కీసర గ్రామ శాఖ అధ్యక్షుడు చినింగని బాల్ రాజ్, మేడ్చల్ నియోజకవర్గ జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్, చిత్రం రవి, సుమన్ బన్నీ, పీపుల్స్ డైరీ రిపోర్టర్ తుడుం బాలకృష్ణ, కీసరగుట్ట మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ రాగుల రమేష్ ముదిరాజ్, తుడుం ఆగమయ్య, రాజలింగం ముదిరాజ్, కీసర గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఎర్ర సాయిలు, ప్రధాన కార్యదర్శి తుడుం బాల్ రాజ్, పుంద్రు మల్లేష్, పూంద్రు రాఘవేందర్, కుంటోల్ల శ్రీనివాస్, నర్సింగ్ టోనీ, నవీన్ కుమార్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# 16న బైరాన్ పల్లి అమరవీరుల సంస్కరణ సభను జయప్రదం చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి**




సిద్దిపేట (చేర్యాల)నినాదం: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఈనెల 16 మంగళవారం రోజున బైరాన్ పెల్లి బురుజు వద్ద జరిగే అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం రోజున చేర్యాల పార్టీ కార్యాలయంలో కొంగరి వెంకట మావో అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆముదాల మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ నాడు మన తెలంగాణ ప్రాంతంలో భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దొరల జమీందారుల నైజాము రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా రైతులు, వృత్తిదారులు, కార్మికులు మహిళలు నాటి పీడనకు వ్యతిరేకంగా ఏకమై ఎదురు తిరిగి పోరాడి 10 లక్షల ఎకరాల భూములను సాధించు కున్నారని, వెట్టి చాకిరి విముక్తి జరిగిందని, ఈ పోరాటంలో నాలుగు వేల మంది ఆశువులు భాషారని బైరాన్ పల్లి గ్రామం పై అనేకమార్లు రజాకార్లు దాడులు నిర్వహించగా బైరాన్ పల్లి లో గ్రామ రక్షక దళం రజాకార్లను తరిమికొట్టగా బైరాన్ పల్లి పై కక్షగట్టి రజాకార్లు మోసపూరితంగా మూకుమ్మడి దాడి నిర్వహించగా ఒకే రోజు 96 మంది ని కాల్చి చంపినారని బైరానపల్లి బురుజు వద్ద రక్తం ఏరులై పారిందని నాడు వీరమరణం పొందిన బైరాన్ పల్లి అమరవీరుల ను స్మరించుకుంటూ ఈ నెల 16న సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సంస్మరణ సభను నిర్వహించబోతున్నామని ఈ సంస్మరణ సభకు ముందు చేర్యాల గాంధీ సెంటర్ నుండి బైకు ర్యాలీ బైరాన్ పల్లి వరకు నిర్వహించనున్నామని ఈ బైకు ర్యాలీ, సంస్మరణ సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ , రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ చుక్కా రాములు లు హాజరవుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి, బండ కింది అరుణ్ కుమార్, చేర్యాల పట్టణ కమిటీ సభ్యులు బోయిన మల్లేశం కార్యకర్తలు తుప్పతిరాజు, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

**సిద్దిపేట(చేర్యాల)నినాదం:**
చేర్యాల మండలంలోని కాశగుడిసెల గ్రామంలో ఆదివారం నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. మాజీ ఎమ్మెల్యే, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి బ్లాక్ అధ్యక్షులు మంజె మల్లేశం తాజా మాజీ సర్పంచ్ షేక్ సమీర్ , గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ షరీఫ్ ఏఎంసి వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి గారు, టౌన్ ప్రెసిడెంట్ దాసరి శ్రీకాంత్ , ఆకునూరు మాజీ ఎంపిటిసి తాటికొండ వేణు , రాంపురం మాజీ సర్పంచ్ రంగు శంకర్ , సీనియర్ నాయకులు ఆడేపు చంద్రయ్య యూత్ కాంగ్రెస్ బందిగ రాకేష్ గారు, అందె నాని బాబు, భూమని బాలరాజ్, షేక్ హుస్సేన్, కమాల్, బాబా,ఫకీర్ అహ్మద్, ఎక్రమద్దీన్, అలీబ్, గౌస్, కాసీం దావుద్, హుస్సేన్, హజ్రత్, మహబూబ్ మధార్, అజీజ్, అజ్జు, తదితరులు పాల్గొన్నారు.



# మిర్జాగూడ కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**చేవెళ్ళ సెప్టెంబర్ 14(నినాదం):**
చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండల పరిధిలోని మిర్జాగూడ గ్రామంలో నూతన కురుమ సంఘం కమిటీని మండల అధ్యక్షుడు బండమిది వెంక టయ్య, ఉపాధ్యక్షుడు మోత్కుపల్లి అశోక్, బర్నీ రాజు, మాజీ వైస్ ఎంపిపి కురుమ వెంకటేష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఒగ్గు కుమార్, ఉపాధ్యక్షులుగా కంది లక్ష్మణ్, ఎండికోల శ్రీశైలం కురుమ టెట్, సెక్రటరీగా రాచురి ప్రభాకర్, జాయింట్ సెక్రెటరీగా కోటె వంశీ, ఒగ్గు వినయ్, సాయి, కోశాధికారి ఒగ్గు శ్రీకాంత్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల సంఘం అధ్యక్షుడు వెంకటయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కురుమ సంగం అభివృద్ధి కోసం కృషి చేయాలని, కురుమల ఐక్యత కోసం పాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు మల్లేష్ ఉన్నారు.




# ఘనంగా ఈద్ మీలద్ నబి కార్యక్రమం



**అల్వాల్, సెప్టెంబర్ 14 (నినాదం) :** మచ్చ బొల్లారం లో ఈద్ మిలద్ నబి కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. నంది కంటి శ్రీధర్. అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి. టిఆర్ఎస్ మైనారిటీ ఇన్చార్జ్ మహమ్మద్ జావిద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వ హించారు. మత సామ్రా స్యాన్ని కాపాడాలని ఇష్టపడే పండుగ ప్రేమ భావంతో సోదర భావం తో మతాలకు అతీతంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే తెలిపా రు. డోలి రమేష్, నార్ల సురేష్, పవన్ ,శోభన్ బాబు, లడ్డు, సరిత ముదిరాజ్, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు

# మొద్దులగూడెంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



దమ్మపేట, సెప్టెంబర్ 14(నినాదం): మండల కేంద్రంలోని మొద్దులగూడెం గ్రామంలో ఇటీవల ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం వారి నివాసాలకు వెళ్లి లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మోరంపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అర్హులైన కుటుంబాలకు నేరుగా సహాయాన్ని అందించడం ద్వారా వారి వైద్య ఖర్చులకు కొంత సహాయంగా ఉంటుందని అన్నారు. అనంతరం సీనియర్ నాయకులు దొడ్డా భాస్కరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిది పథకానికి దరఖాస్తు చేసుకున్న అతి తక్కువ సమయంలోనే చెక్కులు రావడం పట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కృషి ఎంతో ఉందని ఆయన అన్నారు. సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులను స్వయంగా హైదరాబాదులోని సంబంధిత కార్యాలయంలో సమర్పించి త్వరగా వచ్చే విధంగా పేద ప్రజలకు ఆయన అండగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల శ్రీధర్, కందుల వెంకటేశ్వరరావు, బొగ్గం యెహోషువ, బొంతు రాజశేఖర్, దొడ్డ నరేష్, వాడపల్లి రామారావు, దొండపాటి రామారావు, స్వర్ణాల శ్రీను పాల్గొన్నారు

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 15 సెప్టెంబర్ 2025


## "ఎంటీఏఆర్ ఎంప్లాయిస్" యూనియన్ కు సంపూర్ణ మద్దతు : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 14 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 - గాజులరామారం డివిజన్ ప్యారడైజ్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన "ఎంటీఏఆర్ ఎంప్లాయిస్ గెట్ టు గెదర్" కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశాభివృద్ధిలో కార్మికులే పట్టుకొమ్మలని, కార్మిక సంక్షేమనికి, అభివృద్ధికి సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వి.శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.నారాయణ, ప్రధాన కార్యదర్శి మాయ రాజయ్య, లీగల్ అడ్వైజర్ పందెం దామోదర్ రెడ్డి, సలహాదారులు బుచ్చిరెడ్డి, ఎల్లారెడ్డి, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, సమ్మయ్య, వెంకటేశ్వర రెడ్డి, టి.రాముడు, సంయుక్త కార్యదర్శిలు శ్రీనివాసరావు, సిద్ధిరాములు, తిరుపతి నాయుడు, మణికుమార్, శ్రీధర్, కార్య నిర్వాహక కార్యదర్శి మధుసూదన్ రావు, అనంతరావు, కీర్తి శ్రీనివాస్, స్కైలబ్, నరసింహారెడ్డి, కోశాధికారి రవీందర్ రెడ్డి మరియు ఇతర నాయకు, యూనియన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, చిన్నా చౌదరి, ప్రసాద్ పాల్గొన్నారు.

## జామియా మసీద్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట, సెప్టెంబర్ 14 (నినాదం):** అశ్వారావుపేట మండల కేంద్రంలోని నిర్మించిన జామియా మసీద్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మసీద్ కమిటీ సభ్యులు మెచ్చాను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మెచ్చా మసీద్ కమిటీ అధ్యక్షులు, సెక్రెటరీలను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట జామియా మసీద్ ను పునర్నిర్మాణం చేసుకొని నేడు ప్రారంభించుకోవడం శుభ పరిణయం సంతోషకరమైన విషయమని అల్లాహ్ యొక్క ఆశీస్సులు అందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. తాను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టానని అధికారం ఉన్నా లేకున్నా మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్ రావు, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, ఉస్మాన్, రెహ్మాన్, అమీర్, తదితరులు పాల్గొన్నారు.

## గురువుకు "వలపు' వల"


### -హనీ టాపింగ్ లో చిక్కుకున్న మిట్ట వెంకట రంగారెడ్డి
### -అనారోగ్యం అంటూ యోగా ఆశ్రమంలో చేరిన అమర్ గ్యాంగ్
### -యోగా గురువుతో, మహిళ సన్నిహిత ఫోటోలు వీడియోలు, చిత్రీకరణ
### -బ్లాక్మెయిల్ చేస్తూ 2 కోట్ల రూపాయల డిమాండ్



**చేవెళ్ళ సెప్టెంబర్ 14( నినాదం):-** యోగాశ్రమంలో శిష్యులు వేసిన "వలపు వల " యోగ గురువు విలవిల విలపించాడు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణ మున్సిపల్ పట్టణ పరిధిలోని దామర గిద్ద గ్రామ శివారులో, దామరగిద్ద నివాసి, చేవెళ్ల మాజీ ఏఎంసీ చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి యోగ ఆశ్రమాన్ని నడుపుతున్నాడు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగరానికి చెందిన ఓ గ్యాంగ్ అనారోగ్యం పేరుతో యోగ ఆశ్రమంలో శిష్యులుగా అమర్ గ్యాంగ్ చేరారు. అనంతరం యోగా గురువుతో మహిళా సన్నిహితంగా ఉన్న ఫోటోలు వీడియోలు తిశారు. ఆ తర్వాత మహిళ తొ సన్నిహితంగా ఉన్న వీడియోలు చూపించి యోగ గురువు బ్లాక్ చేయడం మొదలుపెట్టారు. 50 లక్షల డబ్బు నగదును డిమాండ్ చేయగా, అందుకు యోగా గురువు, 50 లక్షల చెక్కును ఇచ్చాడు. కానీ ఫ్రీ మనకి అలవాటుపడ్డ ఆ గ్యాంగ్ కు ఆశ మరింత పెరిగి యోగా గురువును రూ.2కోట్లు డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో ఆ యోగా గురువు విలవిల మంటూ ఆశ్రయించాడు. పోలీసులను ఆశ్రయించాడు పోలీసుల పథకం ప్రకారం యోగా గురువు వెంకట రంగారెడ్డి గోల్కొండ దగ్గర అమర్ గ్యాంగ్ కు రెండు కోట్ల రూపాయలు ఇస్తానని చెప్పగా, దీంతో గోల్కొండ వద్దకు వచ్చిన అమర్ గ్యాంగ్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల అదుపులో నిందితులు అమర్ మౌలాలి రాజేష్ మంజుల రజిని ని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## తెలంగాణ రైతంగా సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ వైఖరిని తిప్పికొట్టాలి

### -పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు



**హుజూర్ నగర్ సెప్టెంబర్ 14 ( నినాదం ):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ వైఖరిని తిప్పికొట్టాలని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నేటి తరానికి ఆదర్శమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 79వ వార్షికోత్సవం సందర్భంగా సిపిఐ గరిడేపల్లి మండల సమితి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలు మండలంలోని గానుగబండ, కొండాయిగూడెం, రంగాపురం గ్రామాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైజాం నవాబ్ నిరంకుశంత్వానికి వ్యతిరేకంగా, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ నుండి విముక్తి కోసం, 1946 నుండి 1951 వరకు చారిత్రాత్మకమైన పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిందని ఆయన అన్నారు.225 సంవత్సరాల పాటు హైదరాబాద్ సంస్థానాన్ని నిజాం నవాబ్ పరిపాలన చేసినారని అన్నారు.మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పాలనలో హైదరాబాద్ సంస్థానం లోని ప్రజలపై వేధింపులు,మహిళలను చిత్ర హింసలకు గురి చేసినారని ఆయన అన్నారు.నైజాం నవాబ్ అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడినా రని,ఆయన అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నేటి తరానికి ఆదర్శమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపాల వద్ద, పార్టీ దిమ్మెల వద్ద ఎర్రజెండాను సిపిఐ యువ నాయకులు కొత్త విష్ణువర్ధన్ రెడ్డి ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజిరెడ్డి, కుందూరు వెంకటరెడ్డి,పోకల ఆంజనేయులు, తిరగమల్ల కిరణ్,తాళ్ల తిరపయ్య, కట్టా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ సమగ్ర అభివద్ధి లక్ష్యంగా ముందుకు

### - కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



**అల్వాల్, సెప్టెంబర్ 14 (నినాదం)** డివిజన్ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్లడం జరుగు తుందని అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని మచ్చ బొల్లారం కౌకూర్ లో రాజీవ్ గృహకల్ప లో మంచినీటి సరఫరా 13 లక్షల వ్యయంతో చేపట్టిన పైప్ లైన్ ప్రారంభోత్సవం చేశారు.మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో డివిజన్ ను అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.బొబ్బిలి సురేందర్ రెడ్డి, మల్లికార్జున్, శ్రీశైలం యాదవ్ రాజేందర్ రెడ్డి, సర్వీస్ యాదవ్, వెంకటేష్, శివరాజ్, విక్కీ, మల్లేష్ పాల్గొన్నారు.

# బీసీల వ్యతిరేకి... కేటీఆర్

### వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి బీసీలకు కేటీఆర్ ఇవ్వగలడా...?
### గడపగడపకు బీసీ భావజాలం
### రిటైర్డ్ అధికారి చిరంజీవులు
### సబ్బని వెంకట్




**కరీంనగర్, సెప్టెంబర్ 14 (నినాదం):** బీసీల రాజ్యాధికారం వస్తే తమ ఆధిపత్య పోరు కొనసాగదని భావించిన కేటీఆర్ బీసీ వ్యతిరేకిగా మాట్లాడుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, సబ్బని వెంకట్ అన్నారు. ఆదివారం కరీంనగర్ పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీసీ రాజ్యాధికార సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, సబ్బని వెంకట్ మాట్లాడుతూ గత 75 సంవత్సరాలుగా బీసీలు ఎంతో నష్టపోతున్నారని ఇకనైనా మేల్కొని బీసీలు వారి హక్కులు సాధించే దిశగా పోరాటం చేయాలని ప్రతి ఒక్కరు ఆత్మ న్యూన్యత భావాన్ని బదలి చైతన్యంతో పోరాటం చేయవలసిన ఆవశ్యకత ఉందన్నారు. బీసీలలో చైతన్యం ఐక్యత నింపడం కోసం వివిధ పుస్తకాలను ఆర్టికల్స్ రాసినట్టు గుర్తు చేశారు. బీసీ భావజాలాన్ని గ్రామంలో ఉన్న ప్రతి గడపగడపకు తీసుక వెళ్తామని పేర్కొన్నారు. గతంలో హైదరాబాదులో బీసీలందరూ కలిసి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ప్రభుత్వానికి కులగలన చేయవలసిందిగా డిమాండ్ చేయడంతో ప్రభుత్వం దిగివచ్చిందని అదేవిధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించుకునేందుకు పోరాటం చేయాలన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రం 9వ షెడ్యూల్లో పొందుపరచాలని డిమాండ్ చేశారు.

**వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి బీసీలకు ఇవ్వగలడా...**

**కేటీఆర్ కు సబ్బని వెంకట్ సూటి ప్రశ్న**

ఒక వ్యక్తికి పార్టీ అధ్యక్ష పదవి ముఖ్య మంత్రి పదవి వస్తే బీసీల అందరికీ న్యాయం జరగదని, మారుమూల పల్లెల్లో ఒక బీసీ నాయకుడికి పదవులు లభిస్తేనే న్యాయం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని బీసీ బిడ్డకు కేటీఆర్ ఇవ్వగలడా అని సబ్బని వెంకట్ సూటి ప్రశ్నను వేశారు. 42 శాతం రిజర్వేషన్ అంశం రాజ్యాంగంలో తొమ్మిదవ షెడ్యూల్లో చేరిస్తేనే పార్టీలను ప్రభుత్వాన్ని ప్రజలు నమ్ముతారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో ఉన్న బీసీలందరూ తమ హక్కుల సాధనతో పాటు తమ వంతు ఉద్యమ పోరాటాలు చేస్తేనే తమ ఆధిపత్యపరును నిరూపించుకునే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఇంటలెక్చువల్ ఫోరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఉరుముల్ల విశ్వం, ఎమ్మెల్సీ కంటెస్టెడ్ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ, కరీంనగర్ జిల్లా బిసిఐఎఫ్ నాయకులు ఇప్పనపల్లి సాంబాన్, చొప్పదండి మాజీ జెడ్పిటిసి తోపాటు బీసీ మేధావులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసేది కమ్యూనిస్టులే

### కుత్బుల్లాపూర్ లో ఘనంగా కామ్రేడ్ సురవరం సంస్మరణ సభ
### ముగిసిన సీపీఐ రాష్ట్ర 4వ మహాసభల ఆహ్వాన సంఘ ముగింపు సమావేశం
### కూనంనేనిసాంబశివరావు
### ఎమ్మెల్యే సీపీఐ రాష్ట్ర కార్యదర్శి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 14 (నినాదం):** ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసేది కమ్యూనిస్టులేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఆదివారం కుత్బుల్లాపూర్ లోని పొట్లూరి నాగేశ్వరరావు భవన్ లో సీపీఐ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ సీపీఐ జాతీయ సమితి సభ్యులు యూసుఫ్ అధ్యక్షతన నిర్వహించారు.అనంతరం మహాసభల విజయవంతం కోసం కృషిచేసిన కార్యకర్తలను, వాలంటీర్స్ ను సాంబశివరావు శాలువాకప్పి సన్మానించారు.ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ నిత్యం ప్రజా జీవితంలో ఉండే కమ్యూనిస్టులకు ఎలాంటి మచ్చ ఉండని నిస్వార్థ పరులని, సురవరం, సీతారాం ఏచూరి, గద్దర్ లాంటి వారు మరణించినప్పుడు ప్రజలు నీరాజనాలు పలికారని అన్నారు.త్యాగాలకు, పోరాటాలకు నిలయం కమ్యూనిస్టు పార్టీ అని, అందుకే వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్నా నేటికీ ప్రజల గుండెల్లో నిలిచి ఉన్నదన్నారు. ఎన్నికలు ధన ప్రవాహంగా మారిపోయినా, మతోన్మాద శక్తులు ప్రజలను విభజిస్తున్నా, వాటికి ఎదురొడ్డి సీపీఐ నిలబడిందన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగం నుండి సెక్యులర్, సోషలిజం పదాలను తొలగిస్తూ ఈసీ, సీబీఐ లాంటి సంస్థలను తమ గుప్పెట్లో పెట్టుకుని ప్రశ్నించే వారిని అణిచివేసే చర్యలు చేపడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారికి ఎర్రజెండా అంటే భయమని, దేశంలో కమ్యూనిజాన్ని లేకుండా చేయాలనుకుంటున్నారని అన్నారు. దేశంలో కమ్యూనిష్టులందరూ ఏకం కావాలని, ఎర్రజెండాలన్నీ ఒకే జెండాగా మారాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఎర్రజెండాను మరింత ఎరుపెక్కించడమే సురవరం కు నిజమైన నివాళి అని అందుకోసమే కమ్యూనిస్టులు అందరూ ఏకం కావాలని సూచించారు. కమ్యూనిస్టులు బడుగు, బలహీన వర్గాల కోసమే పోరాడుతారని, పేద ప్రజల పట్ల కమ్యూనిస్టులకు ఎంతో అంకితభావం ఉంటుందని వాపోయారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం, హక్కుల సాధనలో కమ్యూనిస్టులు ముందుంటారని, మనువాద భావజాలాన్ని ప్రజలపై రుద్దుతున్న బీజేపీని తరిమికొట్టేందుకు అందరం కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీఎస్. బోస్,జాతీయ సమితి సభ్యులు యూసఫ్ మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి లేని లోటు వామపక్షాలతో పాటు ప్రజలకు తీరని లోటు అన్నారు. బీజేపీ కార్పరేట్ వర్గాల కోసమే పనిచేస్తున్నదని విమర్శించారు. దేశంలో భవిష్యత్తు కమ్యూనిస్టులదేనని కమ్యూనిస్టులు అందరూ ఏకతాటిపై ఒకే గొడుగు కిందికి వచ్చి రాజకీయ ప్రస్థానంలో సత్తా చాటాలని సూచించారు.సురవరం సుధాకర్‌రెడ్డి ఆదర్శవంతమైన కమ్యూనిస్టు నేత అని, దేశ రాజకీయాలోనే కాకుండ విద్యార్థి, యువజన నాయకుడుగా అంతర్జాతీయ రాజకీయాల్లో సైతం ప్రత్యేక్షంగా పాల్గొనడమే కాకుండా క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. ఆయన ఎంత సౌమ్యుడో రాజకీయ, సైద్ధాంతిక అంశాల్లో అంత నిక్కచ్చి అని,అన్ని అంశాల్లో అసలు రాజీ పడే ప్రసక్తే ఉండేది కాదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దామోదర్ రెడ్డి,సాయిలు, గౌడ్,ధర్మేంద్ర ఏసురత్నం,స్వామి,జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్,రచ్చ కిషన్, కృష్ణ, హరినాథ్,సత్యప్రసాద్,నర్సింహా,జిల్లా మండల కార్యదర్శులు యాదగిరి,యాదయ్యా గౌడ్, బాబు,శ్రీనివాస్,మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు హైమావతి, జిల్లా నాయకులు దశరథ్, రవిచందర్,మాధవి,ప్రమీల,మహాలక్ష్మి,పర్వీనా,హసీనా,లక్ష్మి,అజీజ్, జంగయ్య,చంద్రయ్య,సహదేవ్ రెడ్డి, వెంకటేష్,సంతోష్,శ్రీనివాస్, చారి,నర్సింహా రెడ్డి,కనకయ్య,మల్లేష్,నర్సింహా,డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 51ను రద్దు చేయాలి



**కల్వకుర్తి, సెప్టెంబర్ 14 (నినాదం) :** గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పసు విధానంతో ఇబ్బంది కలిగించే జీవో నెంబర్ 51 ని రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు.గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ ల్యాండ్ వర్కర్స్ యూనియన్, కల్వకుర్తి మండల మహాసభ యూనియన్ మండల అధ్యక్షులు మహేష్ అధ్యక్షతన సిఐటియు కార్యాలయంలో ఆదివారం మహాసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను మల్టీపర్పస్ విధానం పేరుతో జీవో నెంబర్ 51 ని బిఆర్ఎస్ ప్రభుత్వ తీసుకరావడంతో గ్రామపంచాయతీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలైన రద్దు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల మల్టీపర్పస్ విధానం రద్దు చేసేదాకా ప్రభుత్వంపై పోరాడుతామని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా జి పి కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేస్తూ ఇన్సూరెన్స్ 20 లక్షలు కల్పించాలని, వయస్సు అయిపోయి రిటైర్మెంట్ అయ్యే వారికి ఐదు లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమించే కార్మికులకు నెలల తరబడి వేతనాలు పెండింగ్లో ఉండడంతో కార్మికులు ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు. కార్మికులకు ప్రతినెల 5వ తారీఖు లోపల జీతాలు ఇవ్వాలని కోరారు. మండల మహాసభలో, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొని సందేశాన్ని ఇచ్చారు.యుటిఎఫ్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు ఏపీ. మల్లయ్య, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. పరశురాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాలిరెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మహేష్, ప్రధాన కార్యదర్శిగా శంకర్, ఉపాధ్యక్షులు అర్జున్, బాల మైసమ్మ సహాయ కార్యదర్శులు సాయమ్మ ,వెంకటయ్య కోశాధికారి వెంకటేష్ తో పాటు12 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి కళాకారుడు జగన్, గ్రామపంచాయతీ కార్మికులు చంద్రయ్య, మంజుల, కృష్ణమ్మ, లక్ష్మమ్మ, పరశురాములు, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## విత్తనం నుండి మహా వృక్షంగా వనజీవి జీవితం' పుస్తకావిష్కరణ



**ఖమ్మం, సెప్టెంబర్ 14(నినాదం):** వనజీవి రామయ్య జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని కాళోజీ అవార్డ్ గ్రహీత , ప్రముఖ కవి సీతారాం పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాకు పద్మశ్రీ అవార్డు తెచ్చిన రామయ్య చరిత్రను పుస్తకంగా మలచి మనకు అందించిన రచయిత నరేష్ జిల్లా అభినందనీయుడని పేర్కొన్నారు. అక్షరాల తోవ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో నరేష్ జిల్లా రచించిన 'విత్తనం నుండి మహా వృక్షం గా వన జీవి జీవితం' పుస్తకావిష్కరణ ఖమ్మం లోని ఆక్స్ ఫర్డ్ హైస్కూల్ లో ఆదివారం సాయంత్రం జరిగింది. అక్షరాల తోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్ అధ్యక్షత న జరిగిన సభలో సీతారాం మాట్లాడుతూ ఆరేళ్ళు గా రచయిత వన జీవి రామయ్య ను అనుసరించి అనేక విషయాలు తెలుసుకుని రాయడం అభినందనీయమన్నారు. ఇంకా ఈ సభలో సామాజిక సేవకులు కడవెండి వేణుగోపాల్, ప్రముఖ కవులు రచయిత లు అట్లూరి వెంకటరమణ, సైదులు ఐనాల, నయిమ్ పాషా, ప్రముఖ రచయిత్రి పురిమళ్ల సునంద ప్రసంగించారు. తొలుత రామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నినాదం క్లిక్

## 108కు ఆపద



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (మహాముత్తారం) (నినాదం):** ఆపదలో ఆదుకునే 108కే ఆపద వచ్చింది. మిషన్ భగీరథ అధికారుల తప్పిదం 108 వాహనానికి అడ్డంకిగా మారింది. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో పేషెంట్ ని హాస్పిటల్ కి తీసుకెళ్ళేందుకు వచ్చిన 108 వాహనం మధ్యలోనే ఆగిపోయింది. మిషన్ భగీరథ అధికారులు పైప్ లైన్ లీకేజీని మరమ్మతులు చేసేందుకు సీసీ రోడ్డును తవ్వి వదిలేశారు. దీంతో అటువైపు 108 వాహనం వెళ్లలేక పోయింది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా రోడ్డును మరమ్మతులు చేయకుండా వదిలేశారు. దీంతో రోడ్డుపై నడిచి వందల మంది గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు నెంబర్ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## దివ్యాంగ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక



**మిర్యాలగూడ సెప్టెంబర్ 14( నినాదం):** డి ఎ ఈ డబ్ల్యూ ఏ, (డిఫరెంట్లీ ఏబుల్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్) జిల్లా నూతన కార్యవర్గాన్ని మిర్యాలగూడ పట్టణంలోని షాబునగర్ ప్రాథమిక పాఠశాల యందు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన చనుమోలు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దివ్యాంగ ఉద్యోగులు వారు పని చేసేటటువంటి స్థలాల్లో ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు ప్రభుత్వం నుండి వారికి రావలసిన వసతి సౌకర్యాల కోసం జిల్లా శాఖ తరఫున ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేసి వారి అవసరాలను తీర్చడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. మాలి వెంకట్ రెడ్డి అంజి రెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పల సురేందర్ వివిధ డివిజన్,మండలాల బాధ్యులు రుద్రాక్ష సీనయ్య, షేక్ సయ్యద్ హుస్సేన్, సైదాచారి, నాగభూషణాచారి, జానయ్య ,సరిత, జానకమ్మ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిది పేదలకు పెనిధి



**కోదాడ, సెప్టెంబర్ 14 (నినాదం):** సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి అన్నారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు అనంతగిరి మండలంలో పలు గ్రామాలలోని లబ్దిదారులకు మంజూరైన 39 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో.. .సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, గోండ్రియాల సొసైటీ చైర్మన్ బుర్ర నరసింహారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్లు బాబు నాయక్,గుర్రం వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలి: మాజీ మంత్రి



**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 14( నినాదం):** సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యుడు గుంట కళ్ళ జగదీశ్ రెడ్డి అన్నారు ఆదివారం జిల్లా కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సనాతన ధర్మ పరిరక్షణ అలయన్స్ కమిటీ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను ఇతర దేశాలు సైతం హిందూ ధర్మాన్ని పాటిస్తున్నారని ప్రపంచ దేశాలకు భారతదేశం ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. ధార్మిక, ఆధ్యాత్మిక సంఘాల ఐక్యవేదిక స్వామీజీలు పీఠాధిపతులు పరిరక్షణ కొరకు కృషి చేయాలని సూచించారు.